www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
ఆదివారం, డిసెంబర్ 15, 2024 | సంపుటి-1 సంచిక-4 పేజీలు - 4

## విద్యార్థులకు ఉన్నతంగా ఎదగాలి

- నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్
- ఏడుపాయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రోహిత్

3





## బస్టాండు ఇలా.. బస్సు ఆగేది ఎలా?

- నిరుపయోగంగా బస్టాండ్
- మహాలక్ష్మి పథకంతో పెరిగిన ప్రయాణికులు..
- తగ్గిన సౌకర్యాలు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు

2

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారింది. ఈ బస్టాండ్ వద్దకు బస్సులు రాకపోవడం, ప్రయాణికులు లేకపోవడంతో ముండ్ల పొదలు, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ప్రయాణ ప్రాంగణాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. (ఝరాసంగం-సిరిన్యూస్)



## పదహారేళ్ళ తర్వాత డైట్ చార్జీల పెంపు

- గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం
- రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ
- హత్నూర కళాశాలలో నూతన డైట్ మెనూ ప్రారంభించిన మంత్రి

3





## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**హత్నూర, డిసెంబర్ 14(సిరి న్యూస్)** ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సర్వే సిబ్బందిని ఆదేశించారు.మండల కేంద్రమైన హత్నూరలో శనివారం చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాలను సర్వే సిబ్బంది మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును వారు పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా లబ్దిదారుల సమాచారం సమగ్రంగా సేకరించాలని వారు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ స్వప్న తదితరులు ఉన్నారు.

## డైట్ మెనూ ప్రారంభం

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 14 (సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్లలో చదువే పిల్లలకు మెరుగైన ఆహారం అందించాలనే సదుద్దేశంతో కొత్త డైట్ ప్లాన్ లో భాగంగా పిల్లలకు 400 రూపాయలు పెంచి మంచి ఆహారం అందించడంలో భాగంగా శనివారం టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పిల్లలు వారి తల్లిదండ్రులతో సహపంక్తి భోజనాలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లు పరిశీలించారు. వారి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త డైట్ పై పిల్లలు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. పిల్లలతో నేరుగా మాట్లాడడం, కిచెన్, బాత్రూమ్ లు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీ మాధురి , బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, సీడీసీ చైర్మన్ గడిలా రాంరెడ్డి, సంగారెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రామచందర్ నాయక్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సడకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, సంగారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, తోపాజి ఆనంతకిషన్, కూన సంతోష్, కిరణ్, మహేష్, చిత్తారి యాదగిరి, కసిని రాజు, రాజంపేట శ్రీను, ఆరీఫ్, అమీర్ బేగ్ పాల్గొన్నారు.



# బస్టాండు ఇలా.. బస్సు ఆగేది ఎలా?



- నిరుపయోగంగా బస్టాండ్
- మహాలక్ష్మి పథకంతో పెరిగిన ప్రయాణికులు..
- తగ్గిన సౌకర్యాలు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు

**(ఝరాసంగం - సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ప్రయాణికుల సౌకర్యార్థం 1997లో ప్రయాణ ప్రాంగణాన్ని నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు హయాంలో జహీరాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దివంగత సీ భాగన్న, మెదక్ పార్లమెంట్ సభ్యులు దివంగత ఏం బాగారెడ్డి హయాంలో ప్రారంభించారు. దీనిని ప్రారంభించి దాదాపు 27సంవత్సరాల అవుతుంది. ఉన్న ప్రయాణ ప్రాంగణం అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారింది. మండల కేంద్రం నుంచి నిత్యం నిజామాబాద్,మెదక్ పట్టణాలకు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. నిరుపయోగంలో ఉన్న ఈ బస్టాండ్ వద్దకు బస్సులు రాకపోవడం, ప్రయాణికులు లేకపోవడంతో ముండ్ల పొదలు, పిచ్చి మొక్కలతో నిండిపోయి కుక్కలకు, పందులకు , నిలయంగా తయారైంది. ప్రస్తుతం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బస్సులు నిలుపుతుండడంతో వేసవి, వర్షాకాలంలో ఎండకు.. వానకు తడుస్తూ హోటళ్లు, కిరాణాదుకాణాలలో ప్రయాణికులు బస్సు ల కోసం పడిగాపులు కాస్తూ వేచి ఉంటున్నారు. ఆ చుట్టుపక్కల మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీరు లేక ప్రయాణికులు నాన అవస్థలు పడుతున్నారు.ప్రయాణప్రాంగణాల ఏర్పాటు, తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఇలాంటి వాటికి ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణికుల నుంచి ఒక శాతం సెస్సు రూపేణా అదనంగా వసూలు చేస్తారు. ఈ మొత్తాన్ని ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకుగాను వెచ్చించాల్సి ఉంటుంది కానీ ఆర్టీసీ అధికారులు ఆదాయంపై చూపిస్తున్న శ్రద్ధ ఏళ్లు గడుస్తున్నా ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు శ్రద్ధ చూపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించినప్పటికీ ప్రయాణ ప్రాంగణాలు నిరుపయోగంగా ఉండడంతో చంటి బిడ్డలతో ప్రయాణం మహిళలు పిల్లలకు బహిరంగంగా పాలు పట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణ ప్రాంగణాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని అనేకసార్లు ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాలు అందించినా ఫలితం లేకుండా పోతోందని స్థానికులు పేర్కొంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణ ప్రాంగణాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.




## రూ.50 కోట్ల డ్రగ్స్ పట్టివేత

### మొగుడంపల్లి చెక్ పోస్టు వద్ద తనిఖీల్లో లభ్యం

**సంగారెడ్డి, డిసెంబర్ 14( సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ తరలిస్తున్నారన్న సమాచారంతో మొగుడంపల్లి మండలం మాడిగి అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద శనివారం పోలీసులు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఓ లారీలో తరలిస్తున్న డ్రగ్స్‌ను గుర్తించి వాటిని సీజ్ చేశారు. వాటి విలువ సుమారు 50 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని ఓడరేవు నుంచి వాటిని ముంబై తరలిస్తున్నారని తెలుస్తోంది. పట్టుబడిన డ్రగ్స్ ను చిరాక్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. లారీ డ్రైవర్, క్లీనర్ పరారైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో డిఆర్ఐ, నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్, సెంట్రల్ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దీని వెనక ఎవరున్నారు అనే విషయంపై ఆరా తీస్తున్నారు.

## వైభవంగా దత్త జయంతి వేడుకలు

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 14(సిరిన్యూస్):** దత్త జయంతి పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని మాణిక్య ప్రభు దేవాలయంలో, సంతోషిమాత ఆలయంలో శనివారం దత్త జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాణిక్య ప్రభు మందిరంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు హోమం నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించిన అన్నారం సత్యనారాయణ, ఆర్ ఎం దశరథ్, లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు మెమెంటోలతో చిరు సన్మానం చేశారు. ఆలయాన్ని వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాల, తో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ బాధ్యులు గాండ్ల సర్వేశ్వర్, దయానంద్, పల్లెబోయిన పున్నయ్య, రవివర్మ, కాంతం, నరసింహ చారి, సీతారామారావు దేశ్పాండే, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

### హెల్మెట్, సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించాల్సిందే

### కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్

**కొల్చారం, డిసెంబర్ 14(సిరి న్యూస్)** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు.. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు. శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ ముందు. ఎన్.హెచ్ 765.d. మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని

**అతివేగంగా వెళ్లరాదని..**

వేగం ముఖ్యం కాదని చేరుకోవాల్సిన గమ్యస్థానం ముఖ్యమని.మనం ప్రయాణించే ముందు. మనసులో మన కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొనిగమ్యస్థానానికి చేరుకోవాలని అన్నారు.. వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలనిమద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానాలతో పాటు జైలుకు కూడా వెళ్లే పరిస్థితి ఉంటుందని అన్నారు. రోడ్డు విస్తరణ పెద్దగా కావడంతో..హైదరాబాదు నుండి మెదక్ వైపు ఎక్కువ సంఖ్యలు వాహనాలు రాకపోకలు కొనసాగుతూ ఉంటాయి.. ఆదివారం నాడు ఏడుపాయల. వన దుర్గ మాత.. మెదక్ చర్చ్ కు హైదరాబాద్ సుదూర ప్రాంతాల నుండి. భక్తులు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారని.. జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఈ సందర్భంగా వాహనదారులకు సూచనలు చేశారు.



## ధర్మాగ్రహ దీక్ష జయప్రదం చేయాలి

### తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

**చేగుంట, డిసెంబర్ 14(సిరిన్యూస్)**

ఉపాధ్యాయుల డిమాండ్ల సాధన కోసం ఈనెల 17న నిర్వహించే ధర్మాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ కోరారు. చేగుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల డిఏ, పెండింగ్ బకాయిలను చెల్లించాలని, పీఆర్సీ ప్రకటించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. వివిధ డిమాండ్ల సాధన కోసం హైదరాబాదులో 17వ తేదీన ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, తపస్ జిల్లా నాయకులు సురేందర్, దేశపతి కృష్ణమూర్తి, రేఖ, సుమతి, అమరేశ్వరి, రమేష్ పాల్గొన్నారు.

## డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు

**రామాయంపేట డిసెంబర్ 14(సిరిన్యూస్)**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం రామయంపేట మున్సిపల్ పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహం నందు పాఠశాల మరియు కళాశాలలో పథకాన్ని ప్రారంభించి, డైట్ మెనూ చాట్ రామాయంపేట మున్సిపల్ కమిషనర్ దేవేందర్, జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ శశికళ, వార్డెన్ బూలత ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ శశికళ వార్డెన్ భూలత , ప్రభుత్వ అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాజీతోనే సత్వర పరిష్కారం

- జాతీయ లోక్ అదాలత్ లో 5,138 కేసుల పరిష్కారం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీచంద్ర

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 14( సిరిన్యూస్)** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర తెలిపారు. రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్నచిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమపై ఉన్నకేసులను రాజీచేసుకుని సామరస్యంగా, స్నేహ భావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. లోక్ అదాలత్‌లో క్రిమినల్ కాంపౌండేల్ కేసులు 4656, సివిల్ కేసులు 11, మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు 16, బ్యాంకు రికవరీ కేసులు 266, సైబర్ క్రైమ్ కేసులు 103, భూసేకరణ కేసులు 11, విద్యుత్ చౌర్యం నిరోధక కేసులు 72, మొత్తం కేసులు 5138 పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి కే జయంతి, జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి జి. సునీత రవీంద్రరెడ్డి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి రమేష్, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి తేజశ్రీ, సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ, కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు, పోలీసులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఐలాపూర్ కి మాజీ మంత్రి హరీష్ రావు

**పటాన్ చెరు, డిసెంబర్ 14(సిరిన్యూస్)** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ లో నిర్వహిస్తున్నకేసీఆర్ క్రికెట్ ట్రోఫీ ముగింపు వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీమంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు ట్రోఫీ నిర్వాహకులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ యాదవ్ తెలిపారు. శనివారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ఆయన మాట్లాడారు. గత వారం రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఫైనల్ పోటీల తోపాటు విజేతలకు లక్ష రూపాయలు నవదు బహుమతి ట్రోఫీలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.



# పదహారేళ్ళ తర్వాత డైట్ చార్జీల పెంపు

### రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ

**హత్నూర, డిసెంబర్ 14(సిరిన్యూస్)** రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలల్లో నూతన మెనూ అమల్లోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర అటవీ ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంచరీ జూనియర్ కళాశాల ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని మంత్రి కొండా సురేఖ ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో ఈరోజు నూతన మెనూ ప్రకారం భోజనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గురుకుల విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నో యేళ్ళుగా పెరుగని డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పెంచిందన్నారు. కాంట్రాక్టర్లు విద్యార్థులకు సరైన భోజనం అందించకుంటే వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాకు రెండు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు అయ్యాయని తెలిపారు. నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నట్లు తెలిపారు. పిల్లలకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులతో మంత్రి మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడనున్నట్లు తెలిపారు.

**విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాల విద్యార్థులు డైట్ చార్జీ లు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఎనిమిది సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు, 16 సంవత్సరాల తర్వాత కాస్పెండెక్ చార్జీలు పెరిగాయన్నారు. దీంతో పాటు విద్యార్థులకు కామన్ మెనూ ప్రభుత్వం రూపొందించింది అన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ స్వప్న., ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ మధుసూదన్, వైస్ ప్రిన్సిపల్ శ్రీకాంత్ , ఆర్ సి లు, ఆర్ ఐ శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు , సంబంధిత అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మంత్రి రాకతో కుర్చీలు మోసిన విద్యార్థులు**

హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు మంత్రి రాక వారికి తిప్పలు తెచ్చిపెట్టినట్టయింది. మంత్రి కొండా సురేఖ, జిల్లా



కలెక్టర్ వల్లూరి క్రాంతి శనివారం గురుకుల పాఠశాల సందర్శించించడంతో పాటు కామన్ డైట్ మెనూ ప్రారంభించడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాట్లను సమకూర్చేందుకు విద్యార్థులు నానా ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నాయకులకు కుర్చీలు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఓ వైపు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని, కార్పోరేట్ విద్యను తలదన్నేలా విద్యా బోధన ఉంటుందని నాయకులు మైకులు పగిలేల ప్రసంగిస్తున్న సభలోనే విద్యార్థులు కుర్చీలు మోయడంపై పలువురికి ఆశ్చర్యం కలిగించింది. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులతో కుర్చీలు మోయించమేమిటని విమర్శించారు.

# విద్యార్థులకు ఉన్నతంగా ఎదగాలి

- నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఏడుపాయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రోహిత్
- ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన మెస్ ఛార్జీలను ప్రారంభించిన ఎమ్మెల్యే
- విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోధించాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 14(సిరిన్యూస్)** విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పౌష్టికాహారం ను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చర్యలు చేపట్టిందని, అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చేసింది నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం నాడు మెదక్ నియోజక వర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో మెస్ చార్జీల పథకాన్ని ప్రారంభించారు. అనంతరం డైట్ మెనూ చాట్ ఆవిష్కరించి విద్యార్థినులతో కలిసి భోజనం చేసారు. అంతకు ముందు పవిత్ర పుణ్య క్షేత్రమైన ఏడుపాయల వనదుర్గభవాని అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలోనే ఏడుపాయల అభివృద్ధికై ప్రత్యేక నిధులు రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా ఇన్ ఛార్జ మంత్రికి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోని శ్రీశ్రీశ్రీ జగద్గురు దత్తాత్రేయ స్వామి జయంత్యుత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వందేళ్ళ (చర్చి) మహాదేవాలయానికి ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి 29 కోట్ల 18 లక్షల రూపాయలు తీసుకురావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్ ను చర్చి పెద్దలు, పాస్టర్ లు ఘనంగా సన్మానించారు. అనంతరం రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, భరత్ గౌడ్, నర్సింలు, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ లింగం, ఆవారి శేఖర్ ల తో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, గూడూరి క్రిష్ణ, గూడూరి అరవింద్, రాగి అశోక్, భూపతి యాదవ్, బాని, హఫీజ్ మోల్సాబ్, తొడుపునూరి శివరామక్రిష్ణ, రామాయంపేట మండల నాయకులు పల్లె రాంచందర్, శివ, సుప్రబాత్ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు

### 25న కృషి విజ్ఞాన కేంద్రానికి రాక

**కౌడిపల్లి, డిసెంబర్ 14(సిరి న్యూస్ )**కృషి విజ్ఞాన కేంద్రానికి ఉపరాష్ట్రపతి రానున్న నేపథ్యంలో శనివారం నాడు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈనెల 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి శివారులోని గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఏకలవ్య కృషి విజ్ఞాన కేంద్రానికి రానున్నారని విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలు వివరాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కలెక్టర్ వెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



# అర్బన్ పార్కును ఎకో టూరిజంగా మార్చుతాం

- డిపిఆర్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు
- అర్బన్ పార్కుతో రూ.153 లక్షల ఆదాయం
- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 14(సిరిన్యూస్)** నర్సాపూర్ ఫారెస్ట్ అర్బన్ పార్కును ఎకో టూరిజంతో పాటు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కును మంత్రి సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డీఎఫ్ఓ జోజి, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రిమొక్కలు నాటారు. అనంతరం అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఫారెస్ట్ ఎగ్జిబిషన్ పరిశీలించారు. సంబంధిత వివరాలను డీఎఫ్ఓ జోజిని అడిగి తెలుసుకున్నారు. వాచ్ టవర్ నుండి ఫారెస్ట్ అందాలను తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధిపరిచి పర్యాటకులను పెంచి ఈ పార్కుకు ఆదాయం పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పార్కు అభివృద్ధి చేసేందుకు డి పి ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. నర్సాపూర్ అడవికి మంచి చరిత్ర ఉందని నిజాం కాలం నుండి ప్రాముఖ్యత చెందిన అటవీ సంపద మెదక్ జిల్లాలో ఉందన్నారు. పర్యాటకులకు కనువిందు చేసేలా పార్కు అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. 4,300 ఎకరాలలో జిల్లాలో అటవీ విస్తీర్ణం ఉండగా 600 ఎకరాలలో నరసాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఆఫీసర్స్ గెస్ట్ హౌస్, పర్యాటకుల కాటేజీలు, రిసెప్షన్ సెంటర్స్, కిచెన్ కం స్టోరేజ్, వసతులు మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ పార్కులో చెక్ డామ్స్, రాక్ ఫీల్ డాం, 50 కిలోమీటర్ల పైపులైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 685 మీటర్ల ట్రెక్కింగ్, 700 మీటర్ల సైక్లింగ్, 50 వేల లీటర్ల వాటర్ సంప్ నిర్మాణం, ప్లాస్టిక్ రహితంగా పార్కు రూపుదిద్దుకోవడం, పార్కులోపిల్లలు ఆడుకోవడం కొరకు సౌకర్యాలు, మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు మెయిన్ గేట్ ప్లాజా, వాచ్ టవర్ నిర్మాణం సెమీ ప్లాంటేషన్ సెమీ మెకానికల్ 10 ఎకరాలు, ప్లాంటేషన్ లేబర్ ఇంటెన్షన్ 15 ఎకరాలు అర్బన్ పార్క్ ఏరియా కింద 42 ఎకరాలు, జిజిపి ప్లాంటేషన్ 10 ఎకరాలు, యూత్ బేరింగ్ ప్లాంటేషన్ నాలుగు ఎకరాలు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రొడక్షన్ టెక్చర్ ఫినిషింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రతి ఫారెస్ట్ ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని సీయం ద్యేయమన్నారు. పర్యాటకులకు ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ గొప్పతనం అని కొనియాడారు. అటవీ , దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో టూరిజం టెంపుల్ టూరిజం అభివృద్ధి దిశగా జిల్లాను ప్రథమ స్థానం నిలుపుతామన్నారు. నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఆదాయ వ్యయాల గురించి వివరిస్తూ 153 లక్షల 98,000 ఆదాయం సమకూరగా పార్కు అభివృద్ధికి 35 లక్షలు ఖర్చుపెటగా 18 లక్షల రూపాయలు నిల్వలు ఉన్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 1,12,000 మంది పర్యాటకులు సందర్శించారని, కాటేజీ నిర్మాణం చేపట్టినట్లయితే పర్యాటకులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. హైదరాబాద్ బొటానికల్ గార్డెన్ మాదిరిగా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కును అభివృద్ధి చేసే దిశగా ముందుకు పోతున్నామన్నారు.ఈ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ప్రకృతి రమణీయత , వృక్ష సంపద, పక్షులు జంతువులు పర్యాటకులను కనువిందు చేస్తాయన్నారు.ఈకార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, పార్టీ నాయకులతో పాటు పోలీస్, రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కామన్ డైట్ మెనూ ప్రారంభం

### మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్

**కౌడిపల్లి, డిసెంబర్ 14( సిరి న్యూస్)** ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు పెంచిన నూతన కామన్ డైట్ మెనూ శనివారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ప్రారంభించారు అడిషనల్ కలెక్టర్ నగేష్ విద్యార్థులతో మాట్లాడారు ఆశ్రమ పాఠశాలలోని భోజనశాలను పరిశీలించారు పేరెంట్స్ తో మాట్లాడారు అడిషనల్ కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తేవడానికి నూతన కామన్ డైట్ మెనూ ఎంతగానో దోహదపడుతుందన్నారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు మంచి ఆహారం తింటేనే విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలను హెచ్ డబ్ల్యు ఓ జయరాజ్ను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన పిరమిడ్ ఆకృతిని వీక్షించి సంతృప్తి చెందారు. అనంతరం విద్యార్థులతో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హాస్టళ్ళ ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసమ్మతి ప్రజాస్వామ్యానికి జీవనాడి

**ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ప్రముఖ రచయిత, కవయిత్రి డాక్టర్ మీనా కందసామి**



**పటాన్‌చెరు, డిసెంబర్ 14(సిరి న్యూస్)** ప్రశ్నించడం ప్రజల హక్కని, అసమ్మతి ప్రజాస్వామ్యానికి జీవనాధారం అని ప్రముఖ రచయిత, కవయిత్రి డాక్టర్ మీనా కందసామీ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని మీడియా స్టడీస్, ఆంగ్లం-ఇతర భాషల విభాగాల ఆధ్వర్యంలో 'అసమ్మతి, సంభాషణ: ప్రజాస్వామ్య సమాజంలో మానవ హక్కుల ప్రాముఖ్యత' అనే అంశంపై శనివారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మీనా మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో అసమ్మతి యొక్క కీలక పాత్రపై తన అభిప్రాయాలు, దృక్పథాలను వెల్లడించారు. ప్రస్తుత సామాజిక-రాజకీయ దృశ్యాన్ని ప్రశ్నించడం యొక్క ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు. దైహిక సమస్యలతో విభేదించడానికి, విమర్శనాత్మకంగా పాల్గొనడానికి ప్రజలకు స్వేచ్ఛ. స్థలం ఉందా అని ఆలోచించమని ఆమె కోరారు. ప్రైవేటు యాజమాన్యంలో మీడియా ఏకీకరణ యొక్క భయంకరమైన ధోరణిని ఆమె ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఇది తరచుగా అట్టడుగు స్వరాలను నిశ్శబ్దం చేస్తోందంటూ ఆవేదన వెలిబుచ్చారు. అసమ్మతి రచయితలు, మేధావులను 'అర్బన్ నక్సల్స్' లేదా 'జాతి వ్యతిరేకులు' అని ముద్ర వేసే సమస్యాత్మక ధోరణిని కూడా డాక్టర్ కందసామి ప్రస్తావించారు. కార్పొరేట్ అభివృద్ధి, వనరుల దోపిడీపై రాజ్యం దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. భిన్నాభిప్రాయాలకు సమాజం ఎలా విలువ ఇస్తుందో పునఃపరిశీలన చేయాలని పిలుపునిచ్చారు. గీతం ఆంగ్ల అధ్యాపకుడు డాక్టర్ సయంతన్ మండల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం చివరన డాక్టర్ కందసామి తన పదునైన పద్యం 'రేపు ఎవరో మిమ్మల్ని అరెస్టు చేస్తారు' ఆమె ప్రసంగంలోని అంశాలను లోతుగా ప్రతిధ్వనింపజేసింది. సమాజంలో విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడంలో ఇటువంటి చర్చల ప్రాముఖ్యత ఉందంటూ డాక్టర్ శ్రుతీష్ చేసిన వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఇందులో పాల్గొన్నవారు మానవ హక్కులు, భిన్నాభిప్రాయాల ఆవశ్యకత, ప్రజా సంభాషణను రూపొందించడంలో మీడియా పాత్ర గురించి అవగాహనను పునరుద్ధరించుకున్నారు.






Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.